:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (06.07.2021)

రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు - గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్

**01.** పల్లవి : వీఁడివో అల విజయ రాఘవుఁడు ।
పోఁడిమిఁ గొలువునఁ బొదలీఁ జెలియా ॥ ॥ వీడివో ॥

**02.** చరణం : రాముఁడు లోకాభి రాముఁడు గుణ- ।
ధాముఁ డసురులకు దమనుఁడు ।
తామర కన్నుల దశరథ తనయుడు ।
మోమున నవ్వీ మొక్కవే చెలియా ॥ ॥ వీడివో ॥

**03.** చరణం : కోదండ ధరుఁడు గురుకిరీట పతి ।
పోదిన సురముని పూజితుఁడు ।
ఆదిమ పురుషుఁడు అంబుద వర్ణుఁడు ।
నీదెస చూపులు నించీఁ జెలియా ॥ ॥ వీడివో ॥

**04.** చరణం : రావణాంతకుఁడు రాజశేఖరుఁడు ।
శ్రీ వేంకటగిరి సీతాపతి ।
వావిలిపాటిలో వరమూర్తి దానై ।
వోవరిఁ గొలువున నున్నాఁడే చెలియా ॥ ॥ వీడివో ॥

\- - -